శ్రీనివాస రామానుజన్‌కు ఘన నివాళి

సాక్షి, నెట్‌వర్క్: గణితశాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతిని శనివారం జిల్లావ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. రామానుజన్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గణితశాస్త్రంపై క్విజ్ పోటీలు నిర్వహించి, ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందించారు. విద్యార్థులు గణితశాస్త్రానికి సంబంధించిన ఆకృతులను తయారు చేసి ప్రదర్శించారు. అనంతరం గణిత శాస్త్ర ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.

■ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా స్థాయిలో నిర్వహించిన గణిత శాస్త్ర పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు ఎం.మౌనేష్‌కుమార్, చిన్న కంబయ్య, దేవేంద్ర, రాకేష్‌కు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గురురాజ్ యాదవ్, గణిత ఉపాధ్యాయుడు శ్రీనివాసులుశెట్టి, నాగేశ్వర్‌రెడ్డి, జగదీష్‌గౌడ్, నరసింహ, రాజశేఖర్‌శర్మ ఉన్నారు.

■ కొత్తకోట పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఆవరణలో మండల విద్యాధికారి కృష్ణయ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు గణితశాస్త్రం యొక్క విశిష్టతను వివరించి, ప్రాజెక్టులు ప్రదర్శించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో డైరెక్టర్ గట్టు మల్లేష్, ప్రిన్సిపాల్ గట్టు పల్లవి పాల్గొన్నారు.

■ పెబ్బేరు మండలంలోని మాస్టర్‌మైండ్స్ పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని విద్యార్థులంతా రామానుజన్ నెంబర్ 1729 ఆకారంలో ప్రదర్శన ఇచ్చారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రంగారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

■ వీపనగండ్ల మండల కేంద్రంలోని డఫోడిల్స్ ఇంగ్లిష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ బత్తుల రాము ఆధ్వర్యంలో పలు గణిత అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మి, మౌనిక, రాజేశ్వరి, మాసూం, భాస్కర్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

■ ఆత్మకూర్‌లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో శనివారం నిర్వహించిన విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు బహుమతులు అందించడంతో పాటు గణిత ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో తహసీల్దార్ చాంద్‌పాష, ఎంఈఓ బాలరాజు, ఏపీసీ చైర్మన్ హేమలత, ప్రిన్సిపాల్ భాగ్యవర్ధన్‌రెడ్డి, అధ్యాపకులు టీజే విశ్వేశ్వర్, హెచ్‌ఎంలు మద్దిలేటి, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

■ పెద్దమందడి జెడ్పీహెచ్‌ఎస్‌లో శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గణితానికి సంబంధించిన 43రకాల ప్రదర్శనలు చేశారు.

■ వనపర్తి మండలంలోని చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. గణిత దినోత్సవం సందర్భంగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చెలిమి సంస్థ జిల్లా అధ్యక్షుడు రవి ఆధ్వర్యంలో గణిత ఉపాధ్యాయులు గణేష్‌కుమార్, రుద్రమదేవి, వరదాచారిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం గణేష్‌కుమార్, సాయిబాబ, ఉపాధ్యాయులు వెంకటేశ్వరగుప్తా, సంజీవయ్య, మహ్మద్‌షఫీ, పీడీ శ్రీనివాసులు ఉన్నారు.

■ ఖిల్లాఘనపురం బాలుర ఉన్నత పాఠశాల, సోళీపురం ఉన్నత పాఠశాల్లో శనివారం రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంఈఓ జయశంకర్, హెచ్‌ఎంలు కాళిదాస్, మునావర్ సుల్తానా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

■ గోపాల్‌పేట మండలంలోని ఏదుట్లలో విద్యార్థులకు క్విజ్‌పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యాయులు నాగరాజు, రాధ, మధుసూదన్‌రావు, నరేందర్‌చారి, శ్రీనివాసులు, దామోదర్‌రెడ్డి, దర్శన్‌కుమార్ పాల్గొన్నారు.


వనపర్తి జెడ్పీహెచ్‌ఎస్‌లో రామానుజన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు


సోళీపురంలో..


ఆత్మకూర్‌లో..


పెద్దమందడిలో..


చిట్యాలలో..

క్లుప్తంగా

విరాళం అందజేత



కొత్తకోట రూరల్: మండలంలోని కానాయపల్లి శివారులో నూతనంగా నిర్మిస్తున్న శ్రీకృష్ణ ఆలయ అభివృద్ధి కోసం మదనాపురం గ్రామానికి చెందిన క్రీ.శే. వడ్డె పెద్ద కుర్మన్న కుమారులు వడ్డె బాలరాజు, వడ్డె శేఖర్ తమ వంతు సాయంగా రూ.25,116 విరాళంగా ఆలయ నిర్వాహకులకు అందజేశారు. ఆలయ అభివృద్ధి కోసం దాతలు ముందుకు రావాలని, ఆలయాన్ని త్వరలోనే పూర్తి చేస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో తిమ్మన్నయాదవ్, సత్యంయాదవ్, పెంటన్నయాదవ్, సాయిలుయాదవ్, శివన్నయాదవ్ ఉన్నారు.

దాతల చేయూత మరువలేనిది



పాన్‌గల్: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఆర్థిక తోడ్పాటునందించిన దాతల సహకారం మరువలేనిదని ఎంఈఓ శ్రీనివాసులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదే పాఠశాలల చదువుకున్న పూర్వ విద్యార్థులు రమేష్‌రెడ్డి రూ.40వేలు, రాముయాదవ్ రూ.30 వేలు, బాలవర్ధన్‌రెడ్డి రూ.10 వేలు, బాలరాజుగౌడు రూ.11 వేల విలువైన మైక్ సెట్, వెంకట్‌నారాయణ రూ.11 వేలతో పాటు ఉపాధ్యాయులు నర్సింహ రూ.5వేలు, శివయ్య రూ.5 వేలు పాఠశాల అభివృద్ధికి ఆర్థికసాయం అందించినట్లు ఆయన పేర్కొన్నారు. పాఠశాలల్లో వివిధ రకాల బొమ్మలను చిత్రీకరించిన ఆర్టిస్ట్ హక్‌ను, ఆర్థిక తోడ్పాటు నందించిన దాతలను శాలువాలు, పూలమాలలు, మెమోంటోలతో ఘనంగా సత్కరించారు.

కోడి పందేల స్థావరంపై దాడి

ఆత్మకూర్: చట్టవ్యతిరేకంగా కోడి పందెం ఆడుతున్న స్థావరంపై దాడులు నిర్వహించినట్లు ఎస్‌ఐ నరేందర్ తెలిపారు. శనివారం మండలంలోని మొట్లంపల్లి గ్రామ శివారులో కోడిపందెం ఆడుతున్నట్లు సమాచారం అందడంతో దాడులు నిర్వహించి, ముగ్గురిని అదుపులోకి తీసుకోవడంతో ఆరు బైకులు, ఒక పుంజు, రెండు సెల్‌ఫోన్లు, రూ.500 నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. చట్టవ్యతిరేక కలాపాలకు పాల్పడే వారిపట్ల కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



మదనాపురం: గ్రామ పంచాయతీ సిబ్బందిని క్రమబద్ధీకరించడంతో పాటు వేతనాలు పెంచాలని కోరుతూ తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో డిసెంబర్ 27, 28న రెండు రోజుల పాటు టోకెన్ సమ్మెను జిల్లా కేంద్రంలో నిర్వహించనున్నట్లు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బిలినిక్సన్ తెలిపారు. ఈ మేరకు శనివారం మదనాపురం ఎంపీడీఓ కార్యాలయంలో కార్మికులతో కలిసి వినతిపత్రం అందజేసారు. జీఓ నంబర్ 51 సవరించాలని, మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మధు, రాములు, జాంగీర్, రవి, శ్రీనివాసులు, ఖాదర్, చంద్రయ్య, తిరుపతయ్య, చెన్నయ్య, లక్ష్మి, చిన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం



అమరచింత: ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ యూనియన్ పిలుపు మేరకు అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న తమను పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం అప్రజాస్వామికమని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రభాకర్ అన్నారు. తమను క్రమబద్ధీకరిస్తామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, ప్రభుత్వం కొలువుదీరి ఏడాది దాటినా హామీలు అమలు చేయడం లేదని దుయ్యబట్టారు. దీతో శనివారం చలో అసెంబ్లీ ముట్టడికి వెళ్లనున్నన్న తమను పోలీసులు తెల్లవారుజామున అరెస్టు చేయడం ఎంత వరకు సమంజసం అన్నారు. కార్యక్రమంలో హరికృష్ణ, చిన్న, ప్రేమ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య

ఖిల్లాఘనపురం: ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య అందుతుందని ఖిల్లాఘనపురం బాలికల ఉన్నత పాఠశాల హెచ్‌ఎం మునావర్ సుల్తానా, మానాజీపేట పాఠశాల హెచ్‌ఎం రాఘవేందర్ అన్నారు. శనివారం మండలంలోని ఖిల్లాఘనపురం, మానాజీపేట పాఠశాల్లో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రుల ఎదుట విద్యార్థుల ప్రతిభను పరీక్షించారు. అదేవిధంగా ఆహారోత్సవం గురించి తల్లిదండ్రులు, విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రభుత్వ పాఠశాల్లో చదివే విద్యార్థులకు మెరుగైన విద్యనందించడంతో పాటుగా ఉచిత దుస్తులు, భోజనం, పాఠ్యపుస్తకాలు అందించడంతో పాటుగా సమాజం గురించి ప్రాక్టికల్‌గా వివరిస్తున్నామన్నారు. అనంతరం ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు ట్యాలెంట్ టెస్టులు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు.

రాయితీపై వరి విత్తనాలు

మదనాపురం: స్థానిక వ్యవసాయ కార్యాలయంలో సబ్సిడీపై అందించే వరి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏఈఓ అనిత కోరారు. కేఎన్‌ఎం 1638 రకం 15 కిలోలు రూ.303, ఎంటీయూ 1010 రకం 25 కిలోలకు రూ.745 కావాల్సిన రైతులు పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్ జిరాక్స్ తీసుకొని మదనాపురం రైతువేదికలో సంప్రదించాలని కోరారు కోరారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వే వేగవంతం చేయాలి


అన్నారంలో సర్వే పరిశీలిస్తున్న ఎంపీడీఓ గోవింద్‌రావు


వీపనగండ్లలో..

పాన్‌గల్: మండలంలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను వేగవంతం చేయాలని ఎంపీడీఓ గోవింద్‌రావు పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. శనివారం మండలంలోని గోప్లాపూర్, అన్నారం గ్రామాల్లో నిర్వహిస్తున్న సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో ఈనెల 9వ తేదీ నుంచి 28 గ్రామ పంచాయతీల్లో సర్వే కొనసాగుతుందన్నారు. ప్రజాపాలనలో వచ్చిన 13,540 దరఖాస్తుల్లో ఇప్పటి వరకు 34 శాతం వివరాల సేకరణ పూర్తి చేసినట్లు ఆయన పేర్కొన్నారు. సర్వే సమయంలో దరఖాస్తుదారులు ఇళ్ల వద్ద అందుబాటులో లేకపోవడంతో వివరాల సేకరణలో జాప్యం జరుగుతుందన్నారు.

వీపనగండ్ల: ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం శనివారం మండల కేంద్రంలో అర్హులైన కుటుంబాల ఇళ్లను అధికారులు, కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. పేదల బాగు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని, ఇందిరమ్మ కమిటీ సభ్యులు రవీందర్‌రెడ్డి, కావలి మహేష్, ఎత్తం వెంకటేష్ అన్నారు. మంత్రి సహకారంతో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసేందుకు తమవంతు ప్రయత్నం చేస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మునిగొండ గోపి, వెంకటయ్య, ఆంజనేయులు, కృష్ణ, ముత్యాలు, పంచాయతీ కార్యదర్శి రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అమిత్‌షాను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలి


కత్తేపల్లిలో నిరసన తెలుపుతున్న దళిత సంఘాల నాయకులు

ఆత్మకూర్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌పై పార్లమెంట్ సాక్షిగా అనుచిత వ్యాఖ్యలు చేసి కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను బర్తరఫ్ చేయాలని అంబేడ్కర్ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని కత్తేపల్లిలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నాయకులు నిరసన వ్యక్తం చేశారు. అమిత్‌షా మీద చర్యలు తీసుకోవాలని, భవిష్యత్‌లో ఇలాంటి వ్యాఖ్యలు చేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు కుర్మన్న, నాయకులు శాంతన్న, నవీన్, రమేష్, సురేందర్, భార్గవ్, శ్రీను, భరత్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

దిష్టిబొమ్మ దహనం

అమరచింత: అంబేడ్కర్‌ను అవమానించేలా మాట్లాడిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ సీపీఎం అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని బస్టాండ్ రహదారిపై అమిత్‌షా దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈమేరకు ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగం అంటే బీజేపీకి ఎప్పుడు మింగుడు పడటం లేదన్నారు. కార్యక్రమంల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రాజు, సీపీఎం మండల కార్యదర్శి జీఎస్ గోపి, నాయకులు అజయ్, శ్యాంసుందర్, వెంకటేష్, ఆర్‌ఎస్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ధ్యానంతో మానసిక ప్రశాంతత

కొత్తకోట: మండలంలోని కొత్తకోట ఆరోగ్య వాకింగ్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ధ్యాన శిక్షకులు రమేష్‌రాజ ధ్యానం చేసే విధానం, ప్రయోజనాలపై అవగహన కల్పించారు. ధ్యానం చేయడం వలన మానసిక ప్రశాంతతతో పాటు సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందన్నారు. అనంతరం వాకింగ్ క్లబ్ సభ్యులచే సంగీత ధ్యానం చేయించి అబ్బురపరిచారు. కార్యక్రమంలో ఆరోగ్య వాకింగ్ క్లబ్ ఫౌండర్ శేఖర్‌గౌడ్, ఎల్లయ్య, నాగేష్, మేఘారెడ్డి, బాలకృష్ణ, నరేష్‌గౌడ్, బాలరాజు, విజయ్, గోపి, విక్రమ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కళాశాలలో..

వనపర్తి రూరల్: మండలంలోని పెద్దగూడెం శివారులోని ఎంజేపీ టీ బీసీడబ్ల్యూఆర్ మహిళా అగ్రికల్చర్ డిగ్రీ కళాశాలలో శనివారం ప్రపంచ ధాన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సుకేందర్ రెడ్డి, డాక్టర్ పోచ రవీందర్‌రెడ్డి, రెడ్‌క్రాస్ సొసైటీ ప్రముఖులు పాల్గొని యోగా ప్రాముఖ్యతపై విద్యార్థులకు సందేశం ఇచ్చారు.

ఆత్మకూర్: ధ్యానంతో సర్వరోగాలు మాయమవుతాయని పిరమిడ్ ధ్యాన మాస్టర్ అపర్ణ అన్నారు. శనివారం ఆత్మకూర్‌లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఆత్మసాయి పిరమిడ్ ధ్యాన మందిర ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులతో ధ్యానం చేయించారు. కార్యక్రమంలో నిర్వాహకులు పల్లవి, లావణ్య, ప్రమీల, గంగోత్రీ, లక్ష్మి, రాజు, గోపాల్, నరేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'ధ్యానంతో ఒత్తిడిని జయించొచ్చు'

పాన్‌గల్: ప్రతి రోజు ధ్యానం చేయడం ద్వారా ఒత్తిడిని జయించొచ్చని పాన్‌గల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ సుదర్శన్‌రెడ్డి అన్నారు. శనివారం ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధ్యానం అవశ్యకతను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు సెల్‌ఫోన్లకు దూరంగా ఉంటూ రోజు ఉదయం, సాయత్రం ధ్యానం చేయడంతో చదువులో ఏకాగ్రత పెరుగుతుందన్నారు. విద్యార్థులతో కలిసి అధ్యాపక బృందం కొద్దిసేపు ధ్యానం చేశారు.


ఆత్మకూర్‌లో ధ్యానం చేస్తున్న విద్యార్థులు


కొత్తకోటలో అవగాహన కల్పిస్తున్న రమేష్‌రాజ

భక్తిశ్రద్ధలతో మహాపడి పూజ



మదనాపురం: మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం రాత్రి అయ్యప్ప మహాపడి పూజ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గురుస్వామి గోపాలకృష్ణతో పాటు రాయిచూరు సూగురయ్య మహాస్వామి ప్రత్యేక పూజలు చేశారు.

ఎంపీడీఓ కార్యాలయ ఏర్పాటుకు భవన పరిశీలన

అమరచింత: ఎంపీడీఓ కార్యాలయ ఏర్పాటు కోసం పట్టణంలోని ఉర్దూ మీడియం పాఠశాలలోని గదులను శుక్రవారం ఎంపీడీఓ శ్రీనివాసులు, పాఠశాల ఎస్‌ఎంసీ కమిటీ చైర్మన్ అయూబ్‌తో కలిసి పరిశీలించారు. ప్రస్తుతం ఎంపీడీఓ కార్యాలయం అద్దె భవనంలో కొనసాగుతుందని, దీన్ని ప్రభుత్వ భవనాల్లోకి మార్చుకునే ప్రయత్నంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలను సందర్శించినట్లు ఆయన తెలిపారు. ఉర్దూ మీడియం పాఠశాలలో విద్యార్థుల చదువుకు ఆటంకం కలుగకుండా ఖాళీగా ఉన్న తరగతి గదుల్లో ఎంపీడీఓ కార్యాలయం ఏర్పాటు చేసే అవకాశం ఉందన్నారు. విషయాన్ని కలెక్టర్‌కు విన్నవిస్తామన్నారు. కార్యక్రమంలో మసీదు కమిటీ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్, ఖాజాహుస్సేన్, తౌఫిక్, పాషా, అస్సు పాల్గొన్నారు.


ఉర్దూమీడియం ఆవరణను పరిశీలిస్తున్న ఎంపీడీఓ శ్రీనివాసులు

కాలనీలో దుర్గంధం

- కస్తూర్బాగాంధీ విద్యాలయం నుంచి యథేచ్ఛగా మురుగు
- డ్రెయినేజీ సౌకర్యం లేక ఇళ్లలోకి..
- స్పందించని అధికారులు


మురుగు చూపుతున్న కాలనీ మహిళ

గోపాల్‌పేట: మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ విద్యాలయానికి చెందిన మురుగు ప్రవహించడానికి డ్రెయినేజీ సౌకర్యంలో లేకపోవడంతో కాలనీలు దుర్గంధంగా మారుతున్నాయి. కాలనీతో పాటు పాఠశాల చుట్టుప్రక్కల మురుగు నిల్వడంతో దోమలు, ఈగల వ్యాప్తి పెరిగి విద్యార్థులు అనారోగ్యం బారిన పడుతున్నారు. దీనిపై విద్యార్థులు తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ మధ్య సంక్షేమ హాస్టళ్లలో కలుషిత ఆహారం, ఈగలు, దోమలు వ్యాప్తి చెందడంతో విద్యార్థులు ఆస్పత్రుల పాలవుతున్నా అధికారులు నిమ్మకునీరెత్తినట్లు ఉంటున్నారని వారు వాపోతున్నారు. విద్యార్థులు, కాలనీవాసులు ఇబ్బందులు పడకముందే అధికారులు, పాలకులు స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

ఇదీ పరిస్థితి

మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలను ఎనిమిదేళ్ల క్రితం ఆరు నుంచి పదో తరగతి వరకు చదివేందుకు 150 మంది విద్యార్థులతో ప్రారంభించారు. ఆ సమయంలో డ్రెయినేజీ గుంత తీశారు. స్నానాలు, ఇతర అవసరాల కోసం నీరు వెళ్లేందుకు ఎక్కడా అవకాశం లేక పాఠశాల పక్కనే గుంత తీసి అందులోకి వదిలేవారు. ఎండాకాలం గుంత ఇంకిపోవడంతో ఇబ్బంది ఉండేది కాదు. ప్రస్తుతం విద్యార్థుల సంఖ్య పెరగడం, రెండేళ్ల క్రితం నుంచి ఇంటర్ తరగతులు కూడా ప్రారంభించడంతో ప్రస్తుతం 350 మంది విద్యార్థులు చదువుతున్నారు. స్నానాలు, ఇతర అవసరాల కోసం వాడిన నీరు వెళ్లేందుకు అవకాశం లేకపోవడంతో పాఠశాల నుంచి మురుగు బయటికి వచ్చి సమీపంలోని కాలనీలోకి చేరుతుంది.

కాలనీలో ఉండలేకపోతున్నాం



పది రోజులుగా మా ఇళ్ల ముందుకు కస్తూర్బా పాఠశాల నుంచి మురుగు వస్తోంది. ఈ దుర్గంధాన్ని భరించలేకపోతున్నాం. ఎవరికి చెప్పాలో అర్థం కావడం లేదు. ఇంట్లో ఉన్న పిల్లలు, వృద్ధులు అవస్థలు పడుతున్నారు. అధికారులు, పాలకులు స్పందించి కాలనీలోకి మురుగు రాకుండా చర్యలు తీసుకోవాలి.

– లక్ష్మి, కాలనీవాసి

పరిష్కారం చూపుతాం



కొన్ని రోజులుగా కస్తూర్బాగాంధీ పాఠశాల నుంచి మురుగు నీరు బయటికి వస్తున్న మాట వాస్తవం. పాఠశాల పరిసరాలను పరిశీలించాం. మరోసారి ఆదివారం పాఠశాలను సందర్శించి మురుగు నివారణకు తగిన చర్యలు తీసుకుంటాం. తొందర్లోనే సమస్యను పరిష్కరిస్తాం.

– శంకర్‌నాయక్, ఎంపీడీఓ, గోపాల్‌పేట

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత


పాన్‌గల్‌లో సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు


దుప్పల్లిలో ఎల్‌ఓసీ అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మదనాపురం: మండలంలోని దుప్పల్లికి చెందిన గొల్ల వెంకటేష్‌యాదవ్ అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ మేరకు సీఎంఆర్‌ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా.. దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్‌రెడ్డి సహకారంతో రూ.2.50 లక్షల ఎల్‌ఓసీ మంజూరయింది. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు శనివారం బాధితుడికి చెక్కు అందజేశారు.

పాన్‌గల్: మండల కేంద్రానికి చెందిన ఏడుగురు లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను శనివారం కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. మన్యం కు రూ.15 వేలు, సునీతకు రూ.8వేలు, బాలకిష్టమ్మకు రూ.6 వేలు, రాములుకు రూ.7,500, ఉమాదేవికి రూ.20వేలు, చంద్రకళకు రూ.16వేలు, ఫరీదాబేగం కు రూ.13,500 చెక్కులు మంజూరైనట్లు వారు పేర్కొన్నారు. చెక్కులను మంజూరు చేయించిన మంత్రి జూపల్లికి, చెక్కుల మంజూరుకు కృషి చేసిన మండల నాయకులకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రాముయాదవ్, బ్రహ్మయ్య, బాలస్వామి, స్వామి, రాములు, వెంకటయ్య, గంగయ్య, శ్రీను, అంజి, రాములు పాల్గొన్నారు.

వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు



ఆత్మకూర్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఆత్మకూర్‌లో ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. శనివారం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి తరహాలో జగన్మోహన్‌రెడ్డి పేదలకు సంక్షేమ ఫలాలు అందించారని కొనియాడారు. కార్యక్రమంలో అభిమాన సంఘం నాయకులు జమాల్, అఫ్రోజ్, నవీన్, షాలం, అమీర్‌పాష, కమాల్, అక్బర్, అబ్దుల్లా, అహ్మద్, కుర్మన్న తదితరులు ఉన్నారు.